# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 28 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 270 పేజీలు 08 వెల : 6/-


## ఆనాడైనా.. ఈనాడైనా.. తెలంగాణకు

# నెం.1 విలన్ కాంగ్రెస్సే

- తెలంగాణ భారతదేశానికి తలమానికం కావాలే..
- ప్రజా ఉద్యమాలతో తెలంగాణను సాధించుకున్నాం.
- ఆనాడు టిఆర్ఎస్ తమ పదవులను త్యాగం చేస్తే..
- కాంగ్రెస్ టిడిపి పెదవులను మూసుకుంది
- రైతాంగాన్ని కడుపులో దాచుకున్నాం
- పంజాబ్ కు తలదన్నె విధంగా పంటలు పండించుకున్నాం
- భూమి ఆకాశం ఉన్నంతవరకు తెలంగాణలో గులాబీ జెండా రెపరెప లాడుతుంది.
- కులాలు మతాలకు అండగా బిఆర్ఎస్ రక్షణగా ఉంటుంది
- తెలంగాణ ప్రజలు ఆశపడి కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయారు
- భూముల అమ్మకం తప్పుకాదు.. అవసరమైతేనే అమ్మాలి
- 11 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ రూ.11లైనా ఇచ్చిందా?
- కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలి
- మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

ఆనాడైనా.. ఏనాడైనా ప్రజా పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీ అని, భూమి ఆకాశం ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా రెపరెపలాడుతుందని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. బిఆర్ఎస్ 25వ రజతోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం హనుమకొండ జిల్లా ఎలుకతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జమ్ము కాశ్మీర్ లోని పాల్గాం ఉగ్ర పుష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నిమిషం పాటు యావత్ సభ ప్రాంగణం మౌనం పాటించి నివాళులర్పించిందన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన లక్షలాదిమందిని ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడారు. ఆంధ్ర వలసవాదుల విషయలో నలిగిపోతున్న నా తెలంగాణను విముక్తి కలిగించాలనే లక్ష్యంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. 60 సంవత్సరాల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్నో విధాలుగా నష్టపోయిన విషయం తనకు తెలుసునని అన్నారు, అంతేగాక శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించరాదని అప్పటి సమైక్యాంధ్ర పాలకులు రూలింగ్ ఇచ్చిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకించిన వారందరూ దద్దమ్మలు, సన్నాసులు అన్నా మే తప్ప నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూలనాడలేదని కెసిఆర్ గుర్తు చేశారు. తెలంగాణకు దిక్కు దిశ లేని సమయంలో ప్రజల ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు పాటు బ్రహ్మాండంగా పాలన సాగించిందని కానీ పండబెట్టి తొక్కుతాం, పేగులు మెడలో వేసుకొని మానవ బాంబు నౌతాం అంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అసహనంగా మాట్లాడాల్సిన భాష నేనా అని ఆయన నిలదీశారు. ఇలా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతరులను తూలనాటితే తెలంగాణ రాష్ట్రానికి గౌరవం వస్తుందా అని ఆయన ప్రశ్నించారు. పదవిలో ఉన్న ముఖ్యమంత్రి మాట్లాడేసిన మాటలా, ఆ నాడైనా, ఈ నాడైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు విలన్ అని కెసిఆర్ అభివర్ణించారు.

మిగతా 5లో..

## కావాలనే కాంగ్రెస్‌పై విషం

- మా పాలనపై చర్చకు సిద్ధమా? తేదీ మీరే చెప్పండి..
- అసెంబ్లీ వేదికగా మాట్లాడుదాం
- తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా?
- అధికారం కోసం కెసిఆర్ పగటి కలలు : మంత్రి పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధమా అని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. తేదీని మీరే ఖరారు చేయాలని, తాము చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. మీరు అన్నట్లు మీ బచ్చాగాళ్లతో కాకుండా మీరే స్వయంగా అసెంబ్లీకి వస్తే మీ పాలనలో మీరు చేసిన ఘనకార్యాలు చెబుతామని అన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ సభలో ప్రతిపక్ష నేత కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలపై మం త్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రు లు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పెద్ద విలన్ లా చూపిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మా ట్లాడారని, తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా..? అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా కాళ్లు మొక్కిన విషయం అప్పుడే మర్చిపోయావా కేసీఆర్ అని అన్నారు. రెండుసార్లు అధికారం ఇస్తే బీఆర్ ఎస్ ఏం చేసిందో ప్రజలకు తెలుసని, కేసీఆర్ అనుభవంతో సలహాలు ఇస్తారనుకుంటే అసెంబ్లీకి రాకుండా పోయారని అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉండి ఏనాడైన సెక్రటేరియట్ కు వచ్చారా..? ఫాంహౌజ్ నుంచి దొరలపాలన నడిపారు.. ఏనాడైనా ప్రజాస్వామ్య పద్ధతిలో పాలనా చేశారా ? అని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ కాంగ్రెస్ పై విషం

మిగతా 5లో..



## కొత్త సిఎస్ రామకృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కుడ్లిగి రామకృష్ణారావు (1991) నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి ఈనెలాఖరుకు పదవీవిరమ ణ చేయనున్నారు. ఆమె స్థానంలో రామకృష్ణారా వు మే 1వ తేదీన బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఈయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు మే ఒకటో తేదీ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపడతారు. ఈయనకు ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

### పహల్గాం ఉగ్ర దాడితో

## దేశ ప్రజల రక్తం మరుగుతోంది

- బాధిత కుటుంబాలకు న్యాయం చేసే పూచీ నాది
- ఉగ్రవాదులకు, కుట్రదారులకు అత్యంత కఠిన శిక్ష
- కశ్మీర్‌లో శాంతియుత వాతావరణాన్ని చూసి శత్రువులు తట్టుకోలేకపోతున్నారు.. అందుకే ఇంత కుట్ర: మోదీ
- యుద్ధానికి సిద్ధంగా ఉన్నామంటూ 'ఎక్స్'లో నేవీ పోస్ట్
- అరేబియా సంద్రంలో నౌకా విధ్వంసక క్షిపణి పరీక్షలు



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి చిత్రాలు చూసి దేశంలోని ప్రతి పౌరుడి రక్తం మరుగుతోందన్న విషయం తనకు అర్థమవుతోందని.. బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వారికి న్యాయం చేసే పూచీ తనదని.. పర్యాటకులపై దాడికి పాల్పడ్డవారికి, దాడి వెనుక సూత్రధారులకు అత్యంత కఠిన శిక్ష విధిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించి విచారాన్ని వ్యక్తం చేసిన ప్రధాని.. దేశ ప్రజలందరి హృదయాలనూ ఉగ్రదాడి తీవ్రంగా బాధించిందని చెప్పారు. ఈ దాడిలో తమవారిని కోల్పోయిన బాధితుల ఆవేదనను.. రాష్ట్రాలకు, భాషలకు అతీతంగా దేశంలోని ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారని, ఈ క్రూర దాడిని ముక్తకంఠంతో నిరసిస్తున్నారని వ్యాఖ్యానించారు. "జమ్ముకశ్మీర్‌లో మళ్లీ శాంతియుత వాతావరణం నెలకొంటోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ప్రజాస్వామ్యం బలోపేతమై, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి.

మిగతా 5లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణం శ్రద్ధ హైస్కూల్ లో 2010–11 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పట్టణ శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు దంపతులు,కైరాన్, రామారావు, శ్రీనివాస్, రామకృష్ణ, సాయిలు, అనిల్, గాజేందర్, పరమేశ్వర్, వెంకటకృష్ణ, నవాజ్, కపిల్,సంతోష్,సునీల్,ఉమాకాంత్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు కీర్తి,రాణి, స్నేహ,నాగేష్,అశోక్,భార్గవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లిన మండల బిర్ఎస్ నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి

గాంధారి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ శాసన సభ్యులు సురేందర్ ఆదేశాల మేరకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. 25 వసంతలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజ తోత్సవ సభ వరంగల్‌లోని ఎల్కతుర్తి నిర్వహించినట్లు తెలిపారు. మండల బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని తెలిపారు

## రజతోత్సవ సభకు తరలివెళ్తున్న నాగులవంచ బీఆర్ఎస్ శ్రేణులు.




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ సభకు తరలివెళ్తున్న నాగులవంచ బీఆర్ఎస్ శ్రేణులు. కార్యక్రమంలో వంకాయలపాటి లచ్చయ్య ,అంబటి వెంకటి, అంబటి సత్యనారాయణ,తోటకూరి చిన్న,కొల్లి బాబు, ముప్పిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ నిజామాబాద్ అర్బన్ సైన్యం

**కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భారీ ఏర్పాట్లు**

**వారితో పాటే మంచినీరు, మజ్జిగ, భోజన ఏర్పాట్లు**

**52 బస్సులు, 270 కార్లు, 3,500 మంది**

**అర్బన్ కార్యకర్తలతో అర్బన్ బిగాల గులాబీ సైన్యం**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో నిర్వహిస్తున్న రజతోత్సవ భారీ సభకు నిజామాబాద్ మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలకు భారీ ఎత్తున నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి 54 డివిజన్లలో జెండా గద్దెను నిర్మించి గులాబీ రంగును వేసి జెండా ఆవిష్కరించి బయలుదేరారు. ఎక్కడ చూసినా గులాబీ రంగులతో కళా తోరణంగా కనబడుతుంది. కార్యకర్తలు గులాబీ టీషర్టు వేసుకొని స్వచ్ఛందంగా సంబరాలు చేసుకుంటూ వెళున్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా నిజామాబాద్ అర్బన్ మాజీ శాసన సభ్యులు గణేష్ బిగాల వారి గులాబీ సైన్యానికి ఎలాంటి లోటు రాకుండా మంచినీటి సౌకర్యం, జెర్సీ మజ్జిగ ప్యాకెట్లు,భోజనం ఏర్పాట్లు చేశారు. సభకు వెళ్లేముందు ఆహారం అందించడంతో పాటు. మళ్లీ తిరుగు ప్రయాణంలో భోజన సౌకర్యం కల్పించనున్నారు. సిద్దిపేట మార్గమధ్యంలో ఓ ఫంక్షన్ హాల్ లో అర్బన్ నియోజకవర్గ కార్యకర్తలకు భోజన సౌకర్యాన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావడం వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# భూభారతితో నిర్దిష్ట గడువు లోపు భూ సమస్యల పరిష్కారం

- దేశంలోనే మొట్టమొదటిసారిగా రైతులకు ఉచిత న్యాయ సహాయం
- పక్కాగా రికార్డుల నిర్వహణ
- పారదర్శకంగా భూముల వివరాలు
- అవగాహన సదస్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



నిర్దిష్ట గడువు లోపు రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన చట్టం ప్రవేశపెట్టిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నార్త్, సౌత్ మండలాల పరిధిలోని రైతులకు అర్సపల్లిలోని గ్రామ చావిడిలో ఏర్పాటు చేసిన సదస్సులో భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ లు 4, 5 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలంలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో దీనిని అమలు చేసి, క్షేత్రస్థాయిలో గమనించిన వివిధ అంశాలను బట్టి ప్రభుత్వం భుభారతి చట్టంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనుందని వివరించారు. అనంతరం మే, జూన్ మాసాలలో అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి, భూ సమస్యలపై రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పిదాలు చోటుచేసుకున్నాయని, తమకు సరైన న్యాయం జరగలేదని భావిస్తే, సంబంధిత రైతులు అప్పీలు చేసుకునే అవకాశం కల్పించారని, ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి రైతు సంతృప్తి చెందకపోతే 60 రోజుల్లోపు ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. అక్కడ కూడా తగు న్యాయం జరగలేదని భావిస్తే 30 రోజుల్లోపు కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు రెవెన్యూ కోర్టులను ప్రభుత్వం ఈ నూతన చట్టం కింద పునరుద్ధరిస్తూ, వాటి ద్వారా నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యల పరిష్కారానికి గడువును నిర్దేశించిందని సూచించారు. ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో రెవెన్యూ కోర్టులు వెలువరించే ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చని, సీసీఎల్ఏ కు రివిజన్ అధికారాలు సైతం కల్పించారని తెలిపారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు దేశంలోనే తొలిసారిగా ఉచిత న్యాయ సహాయం అందించేలా ఈ కొత్త చట్టం ద్వారా అవకాశం కల్పించారని అన్నారు. జిల్లా స్థాయిలో నియమించబడే న్యాయ సహాయ బృందం అప్పీలు చేసుకున్న పేద, చిన్న, సన్నకారు రైతులకు న్యాయ సలహాలు అందిస్తారని, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని, ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన (మ్యాప్) పటం పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సుల్లో ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, నాగార్జున, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరి రమణ అందరికి ఆదర్శం కావాలి

**జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఉపాధ్యాయ సమస్యలతో పాటు, విద్యారంగ సమస్యలు, సామాజిక సమస్యల పరిష్కారానికి నిరంతరము కృషి చేస్తూ రిటైర్ ఐన తర్వాత కూడా సంఘ బాధ్యతలు నిర్వహించి సమాజం బాగు కోసం జీవితాన్ని ధారపోసిన కందుకూరి రమణ అందరికి ఆదర్శం కావాలని జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ అన్నారు. జిల్లా పెన్షనర్స్, సీనియర్ సిటిజన్ భవన్ లో నేడు కె. రామమోహన రావు అధ్యక్షతన జరిగిన టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కందుకూరి రమణ సంతాప సభలో పలువురు ఆయనకు నివాళులు అర్పించారు. ఎపిటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు కె. వేణు గోపాల్ మాట్లాడుతూ.., రమణ విద్యార్థి దశనుంచే సామాజిక సమస్యల పట్ల అవగాహన పెంచుకున్నాడని,1983లో కరీంనగర్ లో ఉపాధ్యాయ వృత్తి లో చేరినప్పటి నుంచి పాఠశాలలో వృత్తి నిర్వహణతో బాటు ఎపిటిఎఫ్ సభ్యునిగా, కార్యకర్తగా, నాయకునిగా వివిధ స్థాయిలలో పనిచేసి రాష్ట్ర స్థాయికి ఎదిగాడనీ, నిజామాబాదు కు బదిలీ పై వచ్చిన తరువాత జిల్లా ప్రధాన కార్యదర్శిగా, తర్వాత మారిన పరిస్థితుల్లో టిటిఎఫ్, టిపిటిఎఫ్ లకు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశాడు, ఏ స్థాయిలో పని చేసినా, వృత్తిని మరువ లేదని, సంఘ నిర్మాణంలో అందరిని కలుపుకొని పోతూ వివాద రహితుడుగా పని చేశాడని ఉపాధ్యాయ ఉద్యమంలో పని చేస్తూనే ఆర్మూర్ ప్రాంతంలో జరిగిన ఎర్ర జొన్న రైతుల పోరాట సమయంలో పౌరహక్కుల నిజనిర్ధారణ కమిటీలో భాగస్వామి అయ్యాడని, కరువు సమయంలో వేసవిలో మాచారెడ్డి మండలంలోని మారుమూల గ్రామంలో నిర్వహించిన పప్పు–అన్నం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేశాడని కొనియాడారు. వ్యక్తిగత క్రమశిక్షణ తోపాటు, ఉపాధ్యాయ, సామాజిక ఉద్యమాలలో, తెలంగాణ మలి దశ ఉద్యమంలో వివిధ జెఎసి లలో భాగస్వామ్యం వహించిన కందుకూరి రమణది అరుదైన వ్యక్తిత్వం అని, ఆయన ఆశయాల సాధనకు పని చేయడమే నిజమైన నివాళి అని పలువురు మాట్లాడారు. ఇవియల్ నారాయణ వందన సమర్పణ చేసిన ఈ సమావేశంలో జెఎసి భాస్కర్, డిటిఎఫ్ శంతన్, టిపిటిఎఫ్ సురేష్, ఎస్ టి యు ధర్మేందర్, యుటిఎఫ్ సత్యానంద్, సి ఎల్ సి ఆల్గోట్ రవీందర్, టియుసిఐ సుధాకర్, ఇతర నాయకులు షేక్ హుస్సేన్, పెన్షనర్స్ సంఘాల నాయకులు శ్రీధర్, సుకూన్, బోజన్న పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీ 33 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వికలాంగులకు తల్లి పాత్రను పోషిస్తుంది

**స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



స్నేహ సొసైటీ నిజామాబాద్ చుట్టుపక్కల జిల్లాల్లో 33 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వికలాంగులకు తల్లి పాత్రను పోషిస్తుందని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ అన్నారు. స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ 33వ వార్షిక సాధారణ సభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్నేహ సొసైటీ నిజామాబాద్, చుట్టుపక్కల జిల్లాల్లో 33 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వికలాంగులకు తల్లి పాత్రను పోషిస్తుందని ఆయన తెలిపారు. అంద విద్యార్థులు వివిధ రంగాలలో ప్రావీణ్యాన్ని చూపిస్తున్నారని ముఖ్యంగా కంప్యూటర్ శిక్షణ ఆటల పోటీలు, సైన్స్ ఫెయిర్ లాంటి అంశాల్లో మంచి ప్రతిభ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల సాధికారతకు గత 30 సంవత్సరాలుగా కృషి చేస్తుందని ఆ సందర్భంగా జులై మాసంలో పెర్ల్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తామని దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ సబితా రాణి ఉపాధ్యక్షురాలు స్నేహ సొసైటీ మాట్లాడుతూ ఒక సంస్థను స్థాపించి సేవలు అందించాలంటే సామాజిక దృక్పథం చాలా అవసరమని మరి ఈ దృక్పథంతో పనిచేస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులను ఆమె సందర్భంగా అభినందించారు. స్నేహ సొసైటీకి తనవంతు కృషిగా లక్ష రూపాయలు విరాళాన్ని అందిస్తామని ఆ డబ్బుతో దివ్యాంగులకు వీల్ చైర్స్ మరియు వినికిడి యంత్రాలను అందించాలని ఆమె స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యను కోరారు. అంతకుముందు కార్యక్రమం ప్రారంభంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య స్నేహ సొసైటీ వార్షిక నివేదికను సాధారణ సభకు సమర్పించారు. ఈ నివేదికలో 2024 - 25 సంవత్సరంలో స్నేహ సొసైటీ చేపట్టిన కార్యక్రమాలను, కార్యక్రమానిర్వాహనకు కావలసిన సిబ్బంది,సంస్థకు వచ్చిన నిధులు,పెట్టిన ఖర్చులు సాధించిన విజయాలను సభకు వివరించారు. అనంతరం స్నేహ సొసైటీ పందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి అందులో పాఠశాలలో అందిస్తున్న సేవలను గురించి వివరించారు. రాజేశ్వరి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ మానసిక వికలాంగుల పాఠశాలలో అందిస్తున్న సేవలను కార్యక్రమాలను వివరించారు. భానుప్రియ సఖి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ సఖి కేంద్రం నిర్వహిస్తున్న సేవలు గురించి సభకు తెలియజేశారు. బాలరాజు ప్రోగ్రామ్ మేనేజర్ స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ అందిస్తున్న సేవల గురించి సభకు తెలియజేశారు. అనంతరం స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం శ్యాంసుందర్ లడ్డ, సుధాకర్ తమ సందేశాలను అందించారు. జూలై మాసంలో నిర్వహించబోయే పెర్ల్ సెలబ్రేషన్స్ కొరకు సావనీర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులైన డాక్టర్ మహిపాల్,అధ్యక్షుడు డాక్టర్ సవిత రాణి ఉపాధ్యక్షురాలు,డాక్టర్ సూరి సిద్దయ్య, దయానంద్ సహాయ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు వీరేశం, శ్యాంసుందర్ లడ్డ, సుధాకర్ లను ఘనంగా సన్మానించారు. వీరితో పాటు స్నేహ సొసైటీ జ్యోతి, రాజేశ్వరి, సేవలందిస్తున్న ఎన్. విమల, మానసిక వికలాంగుల పాఠశాల ఉపాధ్యాయురాలు పరమేశ్వరి, అందుల పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. సావనీర్ కమిటీ సభ్యులు బాబా గౌడ్,జీవన్రావు,బ్రహ్మానంద రెడ్డి,శ్రీధర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ నిర్వహించే వివిధ కార్యక్రమాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్థగఎన్నికల ఉన్నత స్థాయి సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.



సంస్థగత ఎన్నికల సమావేశం బీజేపీ ఉన్నత స్థాయి సమావేశం, మాక్లూర్ మండల మాదాపూర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షురాలు గంగోని మదారి మమత రాజేశ్వర్ ఆధ్వర్యములో ఏర్పాటు చేశారు. ముందుగా మొన్న పహాల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిలో అశువులు బారినవారికి నివాళులు అర్పించారు. ఉగ్రవాధులచర్యకు మోడీ ప్రభుత్వం ప్రతీకారం , తీర్చుకుంటుందని తెలియజేశారు. అమావేశ అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కి బాత్ కార్యక్రమం సామూహికంగా విక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార పరతినిది కలిగోట్ గంగన్న, జిల్లా నాయకులు గంగోనిసంతోష్, కిషన్ మోర్చాజిల్లా నాయకులు గంగారెడ్డి, మండల బీజేపీ మాజీ అధ్యక్షులు సురేష్ నాయక్, ఉపాధ్యక్షులు రవి యాదవ్, నారాయణ గౌడ్, బుల్లి రాజేశ్వర్, రమేష్ నాయక్, ప్రవీణ్ రెడ్డి, నర్సంగ్ రావు, సంజీవ్ యాదవ్, ధర్మపతి, మాక్లూర్ గ్రామ హన్మగౌడ్, నరేష్ గౌడ్, మరియు రాజేశ్వర్,మహేష్ నాయక్,సాయికుమార్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
28-04-2025


# కాంగ్రెస్ ప్రభుత్వానికి కమిషన్ల పైన ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదు

**వడ్ల కొనుగోలులో విఫలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేయాలి**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ ప్రభుత్వానికి కమిషన్ల పైన ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నార్య నారాయణ అన్నారు. రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన పంటను పరిశీలించడానికి, రైతులను పరామర్శించడానికి శ్రద్ధనంద్ గంజ్ లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం అని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలం అయిందన్నారు. గత పదిహేను రోజుల నుంచి తెలంగాణాలో అకాల వర్షాలకు రైతులు తమ పండించిన పంట నష్టపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. రైతన్నలు పండించిన వరి పంట అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారని అన్నారు, కొనుగోలు కేంద్రాలలో బస్తాల కోరత, హమాలీ కోరత, ట్రాన్స్ పోర్ట్ కీ లారీల కోరత కారణంగా రైతన్నలు మండుటెండలో రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఉ ందన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 40% కూడా వడ్ల కొనుగోలు జరగలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్ల పైన ఉన్న శ్రద్ధ రైతుల పైన లేదని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ అంత బోగస్ అన్నారు రైతు పండించిన పది రకాల పంటలకు బోనస్ ఇస్తానని కేవలం సన్న వడ్లకే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు నష్టపోకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి తరుగులు తీయకుండా, బస్తాల కోరత, హమాలీ కోరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్ల సమస్య, కొను గోను కేంద్రాలలో ఉన్న పలు సమస్యలపై జాయిట్ కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి త్వరతగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసాగా ఫసల్ భీమా యోజన అమలు చేస్తుంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు తక్షణమే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ సీ గంజ్ ఇంచార్జ్ శకుంతల, బిజెపి జిల్లా కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మజ్యోతి పద్మశాలి సంఘం 49వ తర్ప ఎన్నికలు ఏకగ్రీవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు నగరంలోని వినాయక్ నగర్ లో పద్మజ్యోతి పద్మశాలి సంఘం 49వ తర్ప ఎన్నికలు ఆదివారం సాయంత్రం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షునిగా అంకం రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా గజం సుదర్శన్, కోశాధికారిగా సుప్పల వెంకట లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలోనే సంఘ సమావేశం ఏర్పాటు చేసి ఎన్నుకుంటామని నూతన అధ్యక్షుడు అంకం రాజేందర్ చెప్పారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ప్రముఖ న్యాయవాది తడక యాదగిరి నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు.

## రమణ కుటుంబానికి షబ్బీర్ అలీ చేయూత

**రూ. 25 వేల ఆర్థిక సహాయం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన హిందూ ఫోటోగ్రాఫర్ రమణకు ప్రభుత్వ సలహాదారు, నిజామాబాద్ అర్బన్ ఇంచార్జీ షబ్బీర్ అలీ రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ నగదును రమణ సతీమణికి అందజేశారు. హిందూ పత్రిక రెసిడెన్సీ ఎడిటర్ రవిరెడ్డి సూచన మేరకు షబ్బీర్ అలీ ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె - ఐజెయూ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్, యూనియన్ ప్రతినిధులు అహ్మద్ అలీఖాన్, ధనుంజయ్, గోవిందరాజు, రతన్ పాల్గొన్నారు.

## పహల్గాం కేసు ఎన్ఐఎకు.. విచారణ ముమ్మరం చేసిన దర్యాప్తు సంస్థ

- కీలకంగా మారిన ఓ ఫొటోగ్రాఫర్ వీడియో
- దాడికి సహకరించిన 15మంది స్థానికులు
- 22 గంటల పాటు గుట్టలు ఎక్కి దిగివచ్చిన టెర్రరిస్ట్లు



**న్యూఢిల్లీ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఇ టీవల జరిగిన ఘోర ఉగ్ర దాడి కేసు దర్యాప్తు బా ధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) స్వీకరించింది. ఈ దాడిలో ఒక నేపాల్ జాతీయునితో సహా మొత్తం 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. కేంద్ర హెూమ్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఈ కేసును ఎన్ఐఎకి బదలీ చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఇప్పటి వరకు ఈ కేసు దర్యాప్తును జమ్మూ కాశ్మీర్ పోలీసులు పర్యవేక్షించారు. అయితే, ఘటన తీవ్రత దృ ష్టా కేంద్ర ప్రభుత్వం దీనిని ఎన్ఐఎకి అప్పగించాలని నిర్ణయించింది. ఎన్ఐఎకి కేసు అప్పగించడం తో జమ్మూ కశ్మీర్‌లో అధికారికంగా దర్యాప్తు సం స్థ పహల్‌గామ్ ఘటనపై కేసు నమోదు చేసింది. దాడి జరిగిన మరునాడు ఈ నెల 23 నుంచే ఎన్ఐఎ బృందాలు పహల్‌గామ్‌లోని ఘటన స్థలంలో మోహరించాయి. ఐజి, డిఐజి, ఎస్‌పి స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఈ బృందాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. సుందర పర్యాటక ప్రదేశం బైసరన్ లోయలో ఈ నెల 22న ఈ భయానక దా డిని ప్రత్యక్షంగా చూసిన సాక్షులను ఎన్ఐఎ అధికారులు క్షుణ్ణంగా విచారిస్తున్నారు. సంఘటన జ రిగిన తీరును, ఉగ్రవాదుల కదలికలను కూలంకషంగా అడిగి తెలుసుకుంటున్నారు. ఉగ్రవాదులు ఘటన స్థలానికి ఎలా చేరుకున్నారు, దాడి తరువా త ఎలా తప్పించుకున్నారు అనే కోణంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఎన్ఐఎ బృందాలు నిశితం గా పరిశీలిస్తున్నాయి. ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో ఘటన స్థలంలో లభించే చిన్న ఆధారాన్నీ జాగ్రత్తగా సేకరిస్తున్నారు. ఈ దాడికి పాల్పడిన ఉ గ్రవాదులను పట్టుకునేందుకు భద్రత బలగాలు ఇ ప్పటికే కాశ్మీర్ లోయలో గాలింపు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా గతం లో ప్రకటించిన పది మంది ఉగ్రవాదులకు చెందిన ఇళ్లను అధికారులు కూల్చివేశారు.

**కీలకంగా మారిన వీడియో సాక్ష్యాలు**

పహల్‌గామ్ దాడికి సంబంధించి దర్యాప్తు సంస్థల కు కీలక వీడియో ఒకటి లభ్యమైంది. పర్యాటకుల కు రీల్స్, వీడియోలు చిత్రీకరించే ఓ వీడియోగ్రాఫ ర్ తీసిన దాడికి సంబంధించిన క్లిప్పింగులు దర్యాప్తునకు కీలకంగా మారనున్నాయి. వీడియో గ్రాఫ ర్ ఉగ్రవాదుల మారణకాండను మొత్తం ఓ చెట్టుపై నక్కి పూర్తిగా చిత్రీకరించాడు. దాన్ని ఎన్ఐఎ సంపాదించింది. ఉగ్రవాదులు రెండు గ్రూపులుగా వీడిపోయి దారుణానికి పాల్పడినట్లు వీడియోను బట్టి స్పష్టమైంది. తొలుత ఇద్దరు ఉగ్రవాదులు పలువుని పట్టుకుని ముస్లిం మతాచారాన్ని అనుసరించాలని ఆదేశించినట్లు, పాటించని నలుగురిని అక్కడికక్కడే కాల్చి చంపినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

## అంబంలో ఘనంగా పెద్దమ్మ ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలు..




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం అంబం (వై) గ్రామంలో పెద్దమ్మ ఆలయం 4వ వార్షికోత్సవాన్ని ముదిరాజ్ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం పెద్దమ్మ ఆలయం వద్ద వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఆలయంలో పెద్దమ్మ తల్లికి పాలాభిషేకం నిర్వహించి అలాగే ఆలయ ప్రాంగణంలో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు ఉ దయం నుండే ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞాలు వేదపండితుల మ మంత్రోచ్చారణల మధ్య కొనసాగింది. మహిళలు కుంకుమర్చనలు చేశారు. అలాగే పెద్దమ్మ తల్లికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న. ప్రధాన కార్యదర్శి జనార్ధన్, కార్యదర్శి సున్నపు అశోక్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, గుండా శ్రీనివాస్, గండి మనోజ్, పిస్కా గంగప్రసాద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో భూభారతి పై అవగాహన సదస్సు..

**రైతులందరూ హాజరు కావాలి.. తహసీల్దార్ విట్టల్...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రైతు సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "భూభారతి"అనే కొత్త భూ సేవల డిజిటల్ ప్లాట్ ఫామ్ ను ఏప్రిల్ 14వ తేదీన అధికారికంగా ప్రారంభించిన సంగతి విధితమే. దీన్ని మంగళవారం 29వ తేదీ ఉదయం 9:30 నిమిషాలకు బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో భూభారతి అమలు విధానాలు, రైతులకు మేలు, సాంకేతిక సమీకరణాలపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందని, రైతులందరూ హాజరుకావాలని స్థానిక తాసిల్దార్ విట్టల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, భూ లావాదేవీలకు సంబంధించిన సమాచారం, రైతులకు ప్రజలకు సులభంగా వేగంగా అందుబాటులో ఉంచడం ఇలాంటి ప్రతి సమస్య గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

## బిఆరెస్ రజతోత్సవ సభకు భారీగా తరలిన బీఆరెస్ శ్రేణులు బీఆరెస్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



బిఆరెస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా వరంగల్ లో కెసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ సభకు ఎడపల్లి మండల బిఆరెస్ నాయకులు భారీగా తరలి వెళ్ళారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు దేరేడి శ్రీరాం, మాజి ఎంపిపి కొండేగల శ్రీనివాస్ లు ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల నుండి టీఆరెస్ నాయకులు జనాలను సమీకరించి సభకు భారీగా వాహనాల్లో తరలించారు. అంతకు ముందు ఎడపల్లి మండల కేంద్రంలో బిఆరెస్ జండాను ఆవిష్కరించి సభకు తరలివెళ్లారు. సభకు తరలిన వారిలో ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల బిఆరెస్ నాయకులు, శ్రేణులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాపూనగర్ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామంలో గల సాయిబాబా ఆలయ 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుండి బాబాకు పంచామృత అభిషేకం, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ...గత 8సంవత్సరాల క్రితం గ్రామస్తుల, దాతల సహకారంతో అలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని, బాబా ఆలయానికి ప్రతిరోజు భక్తుల తాకిడి పెరుగుతుంద న్నారు. దాతల ప్రోత్సాహంతో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామస్థులు, భక్తులు తదితరులున్నారు.

## రజతోత్సవ సభకు తరలివెళ్తున్న నాగులవంచ బీఆర్ఎస్ శ్రేణులు..



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ సభకు తరలివెళ్తున్న నాగులవంచ బీఆర్ఎస్ శ్రేణులు. కార్యక్రమంలో వంకాయలపాటి లచ్చయ్య ,అంబటి వెంకటి, అంబటి సత్యనారాయణ, తోటకూరి చిన్న, కొల్లి బాబు, ముప్పిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగులవంచ జగ్గమ్మ హెూటల్ సెంటర్ బ్రిడ్జి వద్ద నీళ్లు చల్లకపోవటంతో రోడ్డంతా దుమ్ముమయమై పరిసర ప్రాంత ఇళ్లలోకి దుమ్ము భయంకరంగా చేరడంతో ప్రయాణికులు స్థానిక ప్రజలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అప్రోచ్ రోడ్డును త్వరగా పూర్తిచేయాలని ,లేనియెడల పూర్తి అయ్యేవరకు నీటిని చల్లుతూ ఉండాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయటం జరిగింది .ఈ ధర్నా సమయంలో రోడ్డు ట్రాఫిక్ తో పూర్తిగా స్తంభించిపోయింది .ఇప్పటికైనా త్వరగా రోడ్డు పూర్తి చేయాలని లేదా ఉదయం సాయంత్రం మీరు చల్లాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## రజతోత్సవ సభకు సీతంపేట కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ అనంతరం రజతోత్సవ సభకు బయలుదేరిన సీతంపేట గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు.

TIMES OF VARTHA (29-04-2025)MAdk_times of varha main (13-2).qxd 4/28/2025 6:32 AM Page 4



# బలగాల అధీనంలో కర్రెగుట్టలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు. బలగాలు కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాయి. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు సమాచారం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా, వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్లంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రుద్రారం పొడవునా ఉన్న కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడపడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటివరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా విస్తృత ప్రచారం సాగినప్పటికీ అధికారులు నిర్ధారించలేదు.

## చిన్నారులకు ఉచితంగా భగవద్గీత బోధన..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో ఆదివారం బాన్సువాడ అయ్యప్పస్వామి ఆలయంలో చిన్నపిల్లలకు మన భగవద్గీత గీతా పారాయణం నేర్పేయడం జరిగింది. ప్రతి ఆదివారం 20 మంది పిల్లలకు భగవద్గీత శ్లోకాలను నేర్పియాలని కంకణాల పవిత్ర అమ్మ స్వామి సంగీత అమ్మ స్వామి ఇంకా వారి మిత్రబృందం నిస్వార్ధంగా మన గ్రంధాన్ని ప్రతి ఒక్కరి కి తెలిపాలని చిన్నపిల్లల్లో ఇప్పటినుండే భగవద్గీత శ్లోకాలు నేర్పియాలని సంకల్పం చేసుకొని గత ఐదు నెలల నుండి ఈ భగవద్గీత పారాయణం నిర్వహించడం జరుగుతున్నది. ప్రత్యేకంగా అమ్మసాములకు అయ్యప్ప ఆలయ కమిటీ తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో చిన్నారులు, అమ్మ స్వాములు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినికి ప్రతిభా పురస్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఒకేషనల్ ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్) విద్యార్థిని పి.పౌర్ణమి (966/1000) ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆదివారం హైదరాబాద్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్మీడియట్ ప్రతిభ పురస్కారాలు 2024-25 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చే సన్మానం, అవార్డు రూ 10,000/- ల చెక్కును అందుకున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేఖ్ సలాం ,బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అసద్ ఫారూఖ్ , సిబ్బంది, విద్యార్థిని పౌర్ణమి ను అభినందించారు.

## మే డే ను జయప్రదం చేయండి

## కార్మిక వర్గానికి దుబాస్ రాములు పిలుపు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ సిపిఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవం అయిన మే ఒకటవ తారీఖున జరిగే మేడేను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను కార్మిక వర్గం ఘనంగా జరుపుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం డెలివరీ మ్యారేజ్ డెత్ కు సంబంధించి పరిహారం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తోటపల్లి శ్రీనివాస్, నల్ల గంగాధర్, పరమేష్, సాయిరాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు


## అల్లాపూర్‌లో బీరప్ప గుడి విగ్రహ ప్రతిష్టాపన

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండలంలోని అల్లాపూర్‌లో నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయం విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీరప్ప కళ్యాణ మహోత్సవం కూడా నిర్వహించారు గ్రామంలో ఆడపడుచులు ఇంటి నుండి బోనమెత్తి బీరప్పకి సమర్పించడం జరిగింది. లింగాలు వెతికే కార్యక్రమం ప్రజలకు ఎంతోగానో ఆకట్టుకుంది విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రజలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూర్మ కులస్తులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



### కార్యక్రమంలో పాల్గొన్న టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసు మేరకు బోనకల్ మండలానికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో ఆదివారం జరిగింది. బోనకల్, గార్లపాడు, గోవిందాపురం, జానకీపురం, ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, రామాపురం, తూటికుంట్ల గ్రామాలకు చెందిన 23 మందికి రూ. 6,93,500 విలువైన చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఆత్మకమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మినర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతు నారాయణ, సాధినేని రాంబాబు, కన్నెటి సురేష్, బోయినపల్లి మురళి, ఏసుపోగు యేలియేలు, చిలకా శివ, ఇరుగు కృష్ణ, రాములు, తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య, తుళ్లూరి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీను, ముక్తారపు వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకటేశ్వర్లు, రమేష్, ఊటుకూరు శ్రీను, మూడు రామకృష్ణ, వంగూరి శ్రీను, చిగూరుపాటి కృష్ణ, మోదుగు కోటయ్య, సురభి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.లి

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తిమ్మినేనిపాలెం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ మదర్ సాహెబ్ కార్యదర్శి నాదెండ్ల జయరాజ్ యూత్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ తెల్ల గొర్ల సత్యనారాయణ . నాదెండ్ల సైదులు. పెద్ద నరసయ్య. నాదెండ్ల గోవిందు, షేక్ బాబు,షేక్ బోధల్సా దారెల్లి రాములు, నాదెండ్ల దాసు, గుగ్గిళ్ళ వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో బిఆర్ఎస్ పార్టీ జెండా

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



బిఆర్ఎస్ 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామంలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య , పార్టీ కార్యకర్తలు.

## బస్సుల్లో టిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ 25వ మహాసభకు నాగిలిగొండ టిఆర్ఎస్ నాయకులు బస్సుల్లో బయల్దేరి వెళ్ళినారు.

## మాజీ మంత్రి పువ్వాడతో టిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

వరంగల్ బహిరంగ సభకు వెళుతున్న మార్గమధ్యలో మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ తో టిఆర్ఎస్ నాయకులు దర్శ బాలకృష్ణ తదితరులు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన మండల బిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు బి ఆర్ ఎస్ రజ తోత్సవ సభకు తరలి వెళ్లినట్లు బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ శాసనసభ్యులు సురేందర్ ఆదేశాల మేరకు వెళ్లినట్లు ఆయన తెలిపారు.25 వసంతలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజ తోత్సవ సభ వరంగల్ లోని ఎల్కతుర్తి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రతిభ హై స్కూల్ విద్యార్థులు ఆదివారం నాడు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 1998-1999 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు 26 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఆనాటి రోజుల్లో చదువుకున్నటువంటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు విద్యార్థుల పాటు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు అని తెలిపారు ఇలా అందరం ఒకే చోట కలుసుకునేలా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినందుకు ఒకరిని ఒకరు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



TIMES OF VARTHA (29-04-2025)MAdk_times of varha main (13-2).qxd 4/28/2025 6:32 AM Page 5



# భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ర్యాలీలలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన దాని ప్రకారం బడుగు, బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశం, రాష్ట్రంలో పేద ప్రజలకు, దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని వివరించారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు. భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాల రాస్తున్నదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశ ప్రజలకు సమనహక్కులు, సమన్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న బీజేపీ పాలకుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఇటీవల కేంద్ర హెూంశాఖ మంత్రి అమీత్ షా పార్లమెంట్‌లో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని ఘోరంగా అవమానిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉందన్నారు అనంతరం ఇబ్రహీంపట్నం మండలంలోని చెర్లపటేల్ గూడ, తుర్క గూడ, కప్ప పహాడ్, తులేకలాన్ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి ర్యాలీ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ నందగిరి గిరిధర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, ఈసి. శేఖర్ గౌడ్, భూపతిగళ్ళ మహిపాల్, కొత్త కుర్మ శివ కుమార్, కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, మంకాల కరుణాకర్, మస్కు నర్సింహా, గులాం అక్బర్, సుబ్బురు పాండు, ముత్యాల రాజశేఖర్, దారు రాఘవేందర్,ఎన్ను భరత్ రెడ్డి, మడుపు సాయి తేజ, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శులు లిక్కి వెంకట్ రెడ్డి, కాయల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు హనుమండ్ల ఆనంద్,సేవాదళ్ మండల్ అధ్యక్షులు గౌరిగే నర్సింహా, గుజ్జుల శ్రీధర్, పూజారి రాకేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్, రాఘవ, జయప్రకాశ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు కార్తిక్, అయాన్ పటేల్, తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ప్రజల రక్తం మరుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)..

దేశ శత్రువులు, కశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చట్లేదు. వారి దీన్ని చూసి ఓర్వలేకపోతున్నారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉండే సూత్రధారులు కశ్మీర్ మరోసారి నాశనం కావాలనుకుంటున్నారు. అందుకే ఇంత పెద్ద కుట్రకు తెగబడ్డారు." అని ప్రధాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారి పిరికితనానికి ఈ దాడి నిదర్శనమని వ్యాఖ్యానించారు. "ఉగ్రవాదంపై మనం జరుపుతున్న పోరులో.. దేశ ప్రజల ఐకమత్యం, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే మనకున్న అతి పెద్ద బలం, ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఈ ఐక్యతే ఆధారం" అని మోదీ పేర్కొన్నారు. ఈ సమయంలో ఒక దేశంగా మనందరం బలమైన సంకల్పశక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ ఉగ్రదాడి తర్వాత.. దేశప్రజలందరూ ముక్తకంఠంతో మాట్లాడడాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. వివిధ దేశాల నేతలు తనకు ఫోన్ చేసి మాట్లాడారని, లేఖలు రాశారని, సందేశాలు పంపారని.. అందరూ ఈ నీచమైన దాడాని తీవ్రంగా ఖండించారని, బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలిపారని మోదీ వెల్లడించారు.

యుద్ధానికి సిద్ధం.. కాల్పులు.. కూల్చివేతలు.. : పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ 'అణు'బీరాలు పలుకుతున్న వేళ.. భారత నౌకాదళం అరేబియా సంద్రంలో మన యుద్ధనౌకల సన్నద్ధతను మరోసారి పరీక్షించుకుంది. యుద్ధనౌకల నుంచి.. పలు నౌకా విధ్వంసక క్షిపణులను విజయవంతంగా ప్రయోగించింది. సముద్ర జలాల్లో ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎలాగైనా దేశ ప్రయోజనాలను కాపాడేందుకు సిద్ధంగా ఉన్నామంటూ నౌకాదళం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఐక్యతలోనే బలం ఉందని మరో పోస్టులో పేర్కొంది. భారత సైన్యం కూడా.. "ఎల్లప్పుడూ సిద్ధం, నిరంతరం అప్రమత్తం" అంటూ ఒక పోస్టు చేసింది. మరోవైపు.. కశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం తనిఖీలు, ఉగ్రవాదుల ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. గడిచిన ఆరు రోజుల్లో మన భద్రతా దళాలు 10 మంది ఉగ్రవాదుల ఇళ్లను కూల్చిపారేశాయి. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల నెట్‌వర్క్‌ను సమూలంగా నాశనం చేసేందుకే ఈ సోదాలు, కూల్చివేతలను కొనసాగిస్తున్నట్లు పోలీసు శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఇక.. నియంత్రణ రేఖ వద్ద పాక్ కవ్వింపు కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. వాటికి మన సైన్యం దీటుగా బదులిస్తోంది.

# బాన్సువాడలో ఘనంగా బారాస పార్టీ రజతోత్సవ వేడుకలు...

## వాడ వాడ బారాస జెండా ల ఆవిష్కరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాద:



భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం బాన్సువాడ నియోజకవర్గం లో రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ గద్దెలకు గులాబీ రంగు వేసి బారాస జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో వరంగల్ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. బాన్సువాడ పట్టణంలోని 20 మున్సిపల్ వార్డులలో బారాస జెండాలను ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వరంగల్ బహిరంగ సభకు ప్రత్యేక వాహనాల్లో పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బారాస నియోజకవర్గ నాయకులు, బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మోచి గణేష్ తో పాటు స్థానిక నాయకులు రమేష్ యాదవ్, శివకుమార్ సూరి, బురిగారి మహేష్, చాకలి సాయిలు, గాండ్ల కృష్ణ, గౌస్, ఆటో మౌలా, తోపాటు తదితర నాయకులు, కార్యకర్తలు, బారాస కుటుంబ సభ్యులు, అభిమానులు, పాల్గొన్నారు.

# కావాలనే కాంగ్రెస్‌పై విషం

(మొదటి పేజీ తరువాయి)..



చిమ్మారని పొంగులేటి మండిపడ్డారు. కాంట్రాక్టర్లకు బాకీలు పెట్టిందే బీఆర్ ఎస్ ప్రభుత్వం అని మంత్రి పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టర్లకు 80వేల కోట్లు పెండింగ్ పెట్టారని అన్నారు. సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా మోసం చేసింది బీఆర్ ఎస్ అన్నారు. అధికారం కోసం పగటి కలలు కంటున్నారు : అధికారం కోసం కేసీఆర్ పగటి కలలు కంటున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. ఆనాడు ఖమ్మం సభకు రాహుల్ గాంధీ వస్తే బీఆర్ ఎస్ ప్రభుత్వం నిర్బంధించలేదా అని ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సులు ఇవ్వాలని తాము కోరితే మీరు తిరస్కరించలేదా అని అన్నారు. ప్రజాస్వామ్యంపై తమకు నమ్మకం ఉందని, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు కేసీఆర్ కు లేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సోనియాగాంధీని దేవత అంటూ మీ కుటుంబం అంతా సోనియాగాంధీకి సాష్టాంగ నమస్కారం చేసిన విషయం మర్చిపోయి కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడం బాధగా అనిపించిందన్నారు. తెలంగాణ ప్రజల కోసం ఆవేదన చెందుతున్నట్లు కేసీఆర్ మాట్లాడిన తీరు చూస్తుంటే నవ్వు కూడా వచ్చిందన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ను నమ్మి ప్రజలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారని, దానికి నిదర్శనం సార్వత్రిక ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ అపార అనుభవం, 80 వేల పుస్తకాలు చదివిన జ్ఞానంతో మంచి సలహాలు ఇస్తారనుకుంటే 15 నెలల్లో కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని అన్నారు. ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌజ్ కే పరిమితమైన మీ పాలనకు తానే ప్రత్యక్ష సాక్ష్యం అని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిత్యం ప్రజల్లో ఉంటూ అందిస్తున్న పాలనను ఓర్వలేక మనసంతా విషాన్ని నింపుకొని ఉద్దేశపూర్వకంగా దుమ్మెత్తిపోశారని దుయ్యబట్టారు. ఆనాడు వరి వేస్తే ఉరే అని అనలేదా : కేసీఆర్ రైతులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారని, ఆనాడు వరి వేస్తే ఉరే అని ప్రజలకు చెప్పి, ఆయన ఫాంహౌజ్ లో 150 ఎకరాల్లో వరి వేసుకున్నారని విమర్శించారు. ఆయన పంట క్వింటాల్ రూ.4 వేలకు అమ్ముకుని, రైతులను పస్తులుంచి పరోక్షంగా ఉరి వేసుకొమ్మని చెప్పారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు ధర్నాలు చేస్తున్నారని చెబుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ.80 వేల కోట్ల బిల్లులను చెల్లించకుండా ఇందిరమ్మ ప్రభుత్వం భారం వేసి వెళ్లిపోయారని తెలిపారు. అలాగే సర్పంచుల ఆందోళనల గురించి మాట్లాడారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాటికి ఒక్క సర్పంచ్ కూడా అధికారంలో లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క సర్పంచ్ కూడా అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. పెండింగ్ బిల్లులతో సర్పంచులు ఇబ్బంది పడుతున్నది బీఆర్ఎస్ ప్రభుత్వ పుణ్యమేనని మంత్రి వెల్లడించారు. పార్టీకి రూ.15 వందల కోట్లు ఎలా వచ్చాయి : కేసీఆర్ ను రెండు ప్రశ్నలు అడుగుతామని, ఉద్యమ పార్టీగా మొదలై ప్రాంతీయ పార్టీగా అవతరించి, జాతీయ పార్టీ మీరు సర్టిఫికేట్ ఇచ్చుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోకి ఏ జాతీయ పార్టీకి లేనంతా డబ్బు రూ.15 వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఏం వ్యాపారం చేశారని మీ కుటుంబసభ్యులకు వేలాది కోట్లు ఆస్తులు వచ్చాయని నిలదీశారు. గురిగింజ కింద నలుపు గుర్తించకుండా కాంగ్రెస్ పార్టీ మీద గుడ్డ కాల్చి వేయడం భావ్యం కాదని, శరీరమంతా విషాన్ని నింపుకొని మళ్లీ అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటి కలలు కంటున్నారని అన్నారు. సభకు అడ్డంకులు సృష్టించారని అంటున్నారని, ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాహుల్ గాంధీ సభకు వాహనాలకు పర్మిషన్ ఇవ్వలేదన్న సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క బస్సులకే కాదని, అన్ని వాహనాలకు అనుమతి ఇచ్చామని చెప్పారు. డైరీలో రాసుకొండి అని పోలీసులకు వార్నింగ్ ఇస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్ చేసి మొగుడు పెళ్లాలు.. అన్నదమ్ముల మాటలు విన్న మీకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కుందా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బీఆర్ఎస్ పథకం ఒక్కటైనా రద్దయ్యిందా చెప్పాలని పొంగులేటి నిలదీశారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం కేంద్రంతోపాటు వివిధ గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లినట్లు బిఆర్ఎస్ యువ నాయకులు పాండు పటేల్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ గద్దెలకు గులాబీ రంగు వేసి బారాస జెండాను ఆవిష్కరించి వాహనాలలో వెళ్లినట్లు వారు తెలిపారు 25 రజతోత్సవ సభను వరంగల్ లోని ఎలుకతుర్తి లో నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నేడు నవీపేట్ బంద్‌కు పిలుపు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్

జమ్మూ లోని పహల్గావ్ ప్రాంతంలో హిందువులపై దాడులకు పాల్పడిన టెర్రరిస్ట్ ల పాశవిక చర్యలను నిరసిస్తూ నేడు నవీపేట్ మండల కేంద్రం బంద్ కు పిలుపు నివ్వడం జరిగిందని హిందూ ఐక్య వేదిక నాయకులు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...హిందువులనే లక్ష్యంగా చేస్తూ ఉగ్రమూకలు చేసిన దాడిలను ఖండిస్తూ దాడిలో ప్రాణాలను కోల్పోయిన వారికి నివాళి అర్పించేందుకు నేడు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు అన్ని వ్యాపార సంస్థలు,విద్యాసంస్థలు, హెూటల్స్,షాపింగ్ మాల్స్ స్వచ్ఛందంగా,శాంతి యుతంగా బంద్ పాటించి ర్యాలీలో పాల్గొనాలని నవీపేట్ మండల హిందూ ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.

# పిఒకె లో ఆకస్మిక భారీ వరదలు

పాక్ ఆక్రమిత కశ్మీర్(పిఒకె)లో రెండు రోజులుగా ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. దీనితో ఇక్కడి జనం అతలాకుతలం అవుతున్నది. జీలం నది జలాలను భారతదేశం తన భూభాగంలోకి విడుదల చేయడంతో ఈ వరదల ముప్పు తలెత్తిందని పాకిస్థాన్ అధికారిక నిరసన వ్యక్తం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దౌత్యయుద్ధానికి తోడుగా ఇప్పుడు నదీజలాల వివాదం రగులుకుంది. పిఒకెలోని హట్టియన్ బాలాలో ఇప్పుడు జల అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. స్థానికులలో భయాందోళనలు నెలకొన్నాయి. దూర ప్రాంతాలకు తరలివెళ్లేందుకు వారు సిద్ధం అయ్యారు. భారతదేశం ప్రతీకార ధోరణితోనే జీలం నది నీళ్లను శనివారం వదిలిపెట్టిందని పాకిస్థాన్ ఆరోపించింది. ముందుగా సంబంధిత అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. దీనితో వరదల ముప్పు తలెత్తిందని తెలిపారు. పిఒకెలోని ప్రధాన నగరం ముజఫరాబాద్ పరిసర ప్రాంతాలలో నీటి మట్టం విపరీతంగా పెరిగింది. కాలువలు గట్టు తెంచుకుని ఉరుకుతున్నాయి. దీనితో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని అక్కడి వారు తెలిపారు. పలుప్రాంతాలలో వాటర్ ఎమర్జెన్సీ విధించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశాలు వెలువరించారు. జీలం నది ఒడ్డునే ఉన్న హట్టియన్ ప్రాంతంలో పరిస్థితి దిగజారుతోంది. స్థానికులను అక్కడి మసీదుల మైక్‌ల ద్వారా హెచ్చరిస్తున్నారు. ఎతైన ప్రాంతాలకు వెళ్లి తలదాచుకోవాలని కోరుతున్నారు, దీనితో నది వెంబడి జనం ఉరుకులు పరుగులు , గందరగోళం నెలకొంది.కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ వద్దకు చేరిన నీరు ఉధృత రూపంలో పిఒకెలోని ఛకోటి ప్రాంతాన్ని చుట్టుముట్టింది. తమ దేశంపై భారతదేశం అప్రకటిత జల యుద్ధానికి దిగిందని అక్కడి వారు వాపోతున్నారు. ఇది పూర్తిగా అంతర్జాతీయ కట్టుబాట్లకు విరుద్ధం. కుదుర్చుకున్న నదీ జలాల ఒప్పందాలను తీసి గట్టున పెట్టడమే అని విమర్శించారు.

# నెం.1 విలన్ కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)..



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు టిఆర్ఎస్ నేతలు తమ పశువులకు తృణ ప్రాయంగా భావించి త్యాగాలు చేస్తే, కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీల నాయకులు వారి పదవులను కాపాడుకునేందుకు వారి పెదవులను మూసుకున్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని కేసీఆర్ గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ విలన్ పాత్ర వహించిందని ఆయన అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఉద్యమ స్ఫూర్తితో ఊపిరి పోస్తే, అద్భుతమైన తెలంగాణ ఉద్యమాన్ని నిర్మించుకోవడం జరిగిందని, అయితే కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మెడల్ వంచి తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలు సాధించుకున్నరని ఆయన గుర్తు చేశారు. ఆంధ్ర వలసవాద ముఖ్యమంత్రిలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రంలో కారు చీకట్లు కమ్ముతాయంటూ అవహేళన చేశారని ఆయన గుర్తు చేశారు. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం తమ రాష్ట్ర రైతాంగాన్ని 24 గంటల విద్యుత్ సరఫరా అందజేయడమే గాక పంజాబ్ రాష్ట్రాన్ని తెల్లదన్నే విధంగా పంటలను పండించు కున్నామని, రైతన్న కడుపులో దాచుకున్నామని కెసిఆర్ తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో డూప్లికేట్ గాంధీలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రాజకీయ ఎన్నికల సభలో ఆచరణకు సాధ్యం కానీ అడ్డగోలు 420 హామీలను ప్రకటించి అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. ఎలుక పిల్లను చూసి బోల్తా పడి కాంగ్రెస్‌ని అధికారంలోకి తెచ్చారని, అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులకు పరిపాలన చేయటం చేతకాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆగమాగం చేయడం తో తనకు దుఃఖం కలిగిస్తుందని కెసిఆర్ ఆవేదన వ్యక్తపరిచారు. గాడ్దులకు గడ్డి వేసి బర్రెల పాలు పితుకుతా మన్న చందాన రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన సాగుతుందని, ఈ పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టిఆర్ఎస్ ఎందుకు కూలగొట్టుతుం దని ఆయన అన్నారు.2015 సంవత్సరం కన్నా ముందున్న పరిస్థితులు ఎదురవుతున్న దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలుతో బోల్తా పడ్డారని, రాష్ట్ర ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు సిద్ధమవుతు న్నారని కెసిఆర్ వివరించారు. ఏనాటికైనా రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అద్భుతమైన పాలన కొనసాగించుకో నున్నారని కెసిఆర్ జోస్యం చెప్పారు. కళాకారులు పాటలతో సభికులకు తెలంగాణ పాటలతో లభించారు.

# శ్రీ జగదాంబ దేవి శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయ 7వ వార్షికోత్సవం

## ముఖ్య అతిధిగా మోతిలాల్ మహారాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



బిచ్కుంద మండల కేంద్రంలో ఉన్న శ్రీ జగదాంబ దేవి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ ఆలయ 7 వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా మోతిలాల్ మహారాజ్ హాజరైనట్లు నేరల్ తాండ తాజా మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక పూజారి సాల్కి మాత, 7టీవి బంజారా శీను నాయక్ ఆహ్వానం మేరకు వెళ్లినట్లు తెలిపారు. అనంతరం ఆలయంలో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్ మహారాజ్, బొట్టు మోతిరం, మోతి, సర్దార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.